RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం సంపుటి : 1 సంచిక : 17 పేజీలు : 4 మంగళవారం 21 జూలై 2026 ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య వెల : 2/-

## ఏపీలో యూఏఈ
# ఫుడ్ క్లస్టర్



- దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు
- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది.



## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి

- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించనన్న పాశ్వాన్
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దని హితవు

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది



**అమరావతి**

2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు.

## వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు
# సాగుచేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోంది
- వేసవిని తలపించే రీతిలో విద్యుత్తు వినియోగం పెరిగిపోతున్న దృష్ట్యా పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలి



**హైదరాబాద్**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోందని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. వేసవిని తలపించే రీతిలో విద్యుత్తు వినియోగం పెరిగిపోతున్న దృష్ట్యా పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి సదస్సులు జిల్లాల వారీగా నిర్వహించి అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేసి పూర్తిస్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## భర్తల ఉద్యోగాలు ఊడేలా
# భార్యల ఫిర్యాదులు

- సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన
- భర్తలు పనిచేసే సంస్థలకు కొందరు భార్యలు ఫిర్యాదు చేస్తున్నారన్న సుప్రీంకోర్టు
- దీని వల్ల భర్తలు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని వ్యాఖ్య
- జీవిత భాగస్వామి జీవనోపాధిని దెబ్బతీయడం తీవ్రమైన అంశమన్న సుప్రీంకోర్టు





## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్‌కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

## యువత భవిష్యత్ కోసం
# రాహుల్ గాంధీ పోరాటం

- దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారు
- యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుంది
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్**

యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

మంగళవారం 21 జూలై 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# కోటలో నీళ్లకు కొదవ లేదు..!!

పెనుకొండకు శాశ్వత తాగునీటి పరిష్కారానికి కీలక ముందడుగు

పెనుకొండ నగర పంచాయతీకి తాగునీటి సరఫరా కోసం.... 0.18 టీఎంసీ నీటి కేటాయింపు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మంత్రి సవిత హర్షం.



**పెనుకొండ జులై 21 సీమ వార్త సాయంత్రం.**

పెనుకొండకు శాశ్వత తాగునీటి పరిష్కారానికి కీలక ముందడుగు పడిందని మంత్రి సవిత తెలిపారు..పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని,హంద్రీ--నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులోని మడకశిర బ్రాంచ్ కాలువపై ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి 0.18 టీఎంసీ నీటిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు.పెనుకొండ పట్టణ ప్రజలకు భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అమృత్ 2.0 పథకం కింద తాగునీటి సరఫరా మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని మంత్రి సవిత తెలిపారు.పెనుకొండ నగర పంచాయతీకి తాగునీటి కేటాయింపు చేయాలని ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిపై జల వనరుల శాఖ సానుకూలంగా స్పందించి, అవసరమైన సాంకేతిక నివేదికను సమర్పించగా, ప్రభుత్వం 0.18 టీఎంసీ నీటి కేటాయింపునకు అనుమతి మంజూరు చేసినట్లు మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.ఈ నీటి కేటాయింపుతో అమృత్ 2.0 పథకం కింద తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, పెనుకొండ పట్టణ ప్రజలకు దీర్ఘకాలికంగా సురక్షితమైన తాగునీటిని అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు..పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి, తాగునీటి వసతుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి శ్రీమతి సవితమ్మ పేర్కొన్నారు.

# ప్రజల కోసం... పయ్యావుల ప్రజా దర్బార్..!!

.....వరుసగా రెండవ రోజు "ప్రజాదర్బార్"

.....ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

......రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

....అనంతలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్".







## సిద్ధాంతం...సేవ...సంస్థాగత బలం...

# కమల విజయ రహస్యాలు ఇవే..!!



.....ధర్మవరం బీజేపీ అసెంబ్లీ సంస్థాగత సమావేశం.

.....మంత్రి సమక్షంలో బీజేపీలో 150 మందికి పైగా చేరిక

ధర్మవరంలో కమలం జోరు...... సంస్థాగత సమావేశం అనంతరం బీజేపీలో భారీ చేరికలు

.....సంస్థాగత బలోపేతమే బీజేపీ విజయాలకు మూలం --

......సిద్ధాంతం.. సేవ.. సంస్థాగత బలం.. ఇవే బీజేపీ విజయ రహస్యాలు --

....ప్రతి కార్యకర్త ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి --

-.....మన్ కీ బాత్" స్ఫూర్తితో మార్పు రావాలి...' స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలి

.... మంత్రి సత్యకుమార్ యాదవ్.

**ధర్మవరం, జూలై 21 సీమ వార్త సాయంత్రం.**

భారతీయ జనతా పార్టీని దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలబెట్టింది కార్యకర్తల త్యాగం, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధతేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ధర్మవరం అసెంబ్లీ సంస్థాగత సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజాసేవ, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశసేవ, జాతీయత, అంత్యోదయ సిద్ధాంతాలపై నిర్మితమైన మహోన్నత సంస్థ అని అన్నారు. సమాజంలోని చివరి - మిగతా3లో

## హత్య చేసిన వారికి

# నో రిమాండ్..!!

మృతుడు సునీల్ తల్లిదండ్రుల పక్షాన ఉషశ్రీ ఫైర్.

ఇంటి నుంచి కిడ్నాప్ చేశారు... చంపి ఉరి వేశారు అంటూ ఆరోపణ..??

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్.

మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసిపి పోరాటం చేస్తుంది... మాజీ మంత్రి

**పరిగి జులై 21 సీమ వార్త సాయంత్రం.**

కొద్ది నెలల క్రితం పరిగి కేంద్రానికి చెందిన వడ్డే సునీల్ అనే యువకుడిని ఇంటి నుంచి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసి, అనంతరం చెట్టుకు ఉరివేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనలో నిందితులకు ఇప్పటికీ రిమాండ్ విధించకపోవడంపై మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ , - మిగతా3లో





# చీకటైతే పల్లె బస్సు బంద్..!!



కదిరి, గోరంట్ల... నైట్ ఔట్ సర్వీస్ పునరుద్ధరించండి.

రాత్రి 7 దాటితే కదిరి నుంచి గోరంట్లకు బస్సుల రాకకు బ్రేక్.

అంతరాష్ట్ర సర్వీసులు ఉన్న గ్రామాల్లో ఆపడానికి అవకాశం లేదు.

తిరుమల భక్తుల ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు.

బస్సుల కొరత వల్లే నడపలేక పోతున్నాం... ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్.

సీమ వార్త సాయంకాలం
మంగళవారం
21 జూలై 2026

## తెలుగు గంగ ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల.

ప్రారంభించిన..... మైదుకూరు ఎమ్మెల్యే బద్వేలు టిడిపి ఇన్చార్జ్





**బద్వేలు జూలై 21 సీమ వార్త సాయంత్రం** మైదుకూరు నియోజకవర్గం, బి.మఠం మండలం పరిధిలోని బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ ద్వారా మంగళవారం నీటిని విడుదల చేసిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ , బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉ ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కాలవ ద్వారా నీటి విడుదలతో బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండల ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రైతులు విడుదలైన నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి నేత ఆనంద్ విందులో... ఉషశ్రీ దంపతులు.

**పాల్గొన్న మాజీ సర్పంచ్ కోరేవాండ్లపల్లి రమణారెడ్డి, కన్వీనర్ వెంకటేష్, బాబు రెడ్డి.**





**గోరంట్ల జులై 21 సీమ వార్త సాయంత్రం** గోరంట్ల మండల కేంద్రంలోని మలసముద్రం పంచాయితీ కోరేవాండ్లపల్లి గ్రామం నందు వైసిపి నాయకుడు ఆనంద్ యాదవ్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు టీనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితోపాటు మాజీ సర్పంచ్ కోరేవాండ్లపల్లి రమణారెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, బాబు రెడ్డి, రాజారెడ్డి, రాణా ప్రతాప్ సింగ్, మాజీ సర్పంచ్ అంజినాతోపాటు మండలం చెందిన వైసిపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ కోరేవాండ్లపల్లి గ్రామం చేరుకోగానే వైసిపి నేత ఆనంద్ యాదవ్ గజమాలతో సన్మానించి భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు అనంతరం ఉషశ్రీ చరణ దంపతులు ఆనంద్ యాదవ్ ఇచ్చిన తేనేటి విందులో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జీనం వాండ్లపల్లి సాయి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం... పయ్యావుల ప్రజా దర్బార్..!!

**అనంతపురం, జులై 21 సీమ వార్త సాయంత్రం.**



అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వరుసగా రెండవ రోజు మంగళవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించి పని చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# ధర్మవరంలో....కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం

**ధర్మవరం జులై 21 సీమ వార్త సాయంత్రం.** అఖిల భారత యువజన సమైక్య సత్యసాయి జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గండాల సంతోష్ కుమార్, సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా ధర్మవరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గండాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో జరిగిన తీవ్ర వైఫల్యాల వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జాతీయ పరీక్షల సంస్థ వైఫల్యానికి కేంద్ర విద్యాశాఖ నైతిక బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో జరిగిన పరిణామాల కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇలాంటి పరిస్థితులకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న బీజేపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ డిమాండ్తో జూన్ 6వ తేదీ నుంచి విద్యార్థి, యువజన సంఘాలు, విద్యావేత్తలు, ప్రముఖ శాస్త్రవేత్తలు చేపట్టిన నిరాహార దీక్షకు దేశవ్యాప్తంగా విశేష మద్దతు లభించిందన్నారు. జూన్ 20న నిర్వహించిన లాంగ్ మార్చ్‌లో విద్యార్థులు, యువత, వివిధ ప్రజాసంఘాలు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. అయితే శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమంపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. ప్రజల గొంతు నొక్కే విధంగా వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ వద్ద కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ హాయ్ కార్యదర్శి శ్రీనివాసులు ఎర్రం శెట్టి రమణ చేనేత సంఘం నాయకులు వెంకటనారాయణ ౹ాఞ్ జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## సిద్ధాంతం...సేవ...సంస్థాగత బలం... కమల విజయ రహస్యాలు ఇవే..!!



-మొదటిపేజీ తరువాయి

వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే బీజేపీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త అదే స్ఫూర్తితో ప్రజల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న "మన్ కీ బాత్" కార్యక్రమం దేశ ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని పెంపొందించిన వినూత్న కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, శాస్త్రవేత్తలు, సామాజిక సేవకులు సాధించిన విజయాలను దేశానికి పరిచయం చేస్తూ ప్రతి భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతున్న కార్యక్రమమిదని, ప్రధానమంత్రి తనను తాను "ప్రధాన సేవకుడు"గా భావిస్తూ దేశసేవకు అంకితమయ్యారని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం వెనుక కోట్లాది మంది కార్యకర్తల నిస్వార్థ సేవ, త్యాగం, క్రమశిక్షణ ఉన్నాయని మంత్రి తెలిపారు. భారతీయ జనసంఘ్ నుంచి ప్రారంభమైన సిద్ధాంత ప్రస్థానం నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మహా ఉద్యమంగా రూపుదిద్దుకుందని, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ వంటి మహనీయుల త్యాగాలు పార్టీకి బలమైన పునాదిగా నిలిచాయని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు, శక్తికేంద్రాలు, మండల కమిటీలు, మోర్చాలు సమర్థంగా పనిచేయాలని, పదవి అనేది గౌరవం మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే సంస్థాగతంగా పార్టీ మరింత బలపడుతుందని వివరించారు. మహిళా మోర్చా, యువ మోర్చా, కిసాన్ మోర్చా, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మోర్చాలతో పాటు అన్ని అనుబంధ విభాగాలను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని, సీనియర్ కార్యకర్తలను గౌరవిస్తూ వారి అనుభవాన్ని కొత్త తరానికి అందించాలని సూచించారు. సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు పెంపొందించి పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని మంత్రి సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను, ప్రజాసేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త లి"సరల్ పోర్టల్"లిలో నమోదు చేసుకుని పార్టీ కార్యక్రమాలను నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించు కుంటూ కేంద్ర నాయకత్వం దృష్టికి పార్టీ కార్యకలాపాలు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం బీజేపీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ధర్మవరం పట్టణం 1వ వార్డు నుంచి వేటూరి చిన్న పోతులయ్య మరియు ఆయన మిత్రబృందం, అలాగే 39వ వార్డు నుంచి వేటూరి వేణుమాధవ్, వేటూరి హక్కులప్ప వారి ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి పైగా నాయకులు, యువకులు, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత పాలన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని, ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ జిల్లా ఇంచార్జ్ కునిగిరి నీలకంఠ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సాకే ఓబులేసు, అమర దేవేంద్ర, ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధా, బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్, పట్టణ, మండలాల అధ్యక్షులు జింక చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, దేవర రామ్మోహన్, ఆకులేటి భాస్కర్, అంజన్ రెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్య చేసిన వారికి నో రిమాండ్..!!

-మొదటిపేజీ తరువాయి

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ "హత్య జరిగిన తర్వాత కూడా బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కేసులో ఉన్న అసలు నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తాం. మంత్రి సవితపై ప్రభుత్వం చర్యలు తీసుకుని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి." అని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## చీకటైతే పల్లె బస్సు బంద్..!!



**గోరంట్ల జులై 21 సీమ వార్త సాయంత్రం.**

కదిరి గోరంట్ల మధ్య ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా రాత్రి 7 గంటలు దాటితే కదిరి నుంచి గోరంట్ల మార్గంలో బస్ లు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిరుపతి నుండి కదిరికి ట్రైన్ రాత్రి 7: 30 సమయాన వస్తుంది ఆ సమయమున బస్సు లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు 7 తరువాత అన్నీ ఎక్స్ప్రెస్ అంతర రాష్ట్ర సర్వీసెస్ లు ఉండటం. అవి గ్రామాల్లో నిలబెట్టారు అవి కూడా రాత్రి 10 గంటల తరువాత నుండి నడవడం అంతవరకు ప్రయాణీకులకు పడిగాపులు పడుతున్నారు. గతం లో నడుస్తున్న కదిరి గోరంట్ల నైటౌట్ సర్వీసెస్ ను తిరిగి పునరుద్ధరిస్తే ఈ మధ్య సమయంలో ప్రయాణీకులు తమ గమ్య స్థానాలకు సకాలంలో చేరుకోగలరని అలాగే ఉదయం కదిరి వెళ్లడానికి 7 గంటల వరకు ఆర్డినరీ సర్వీసు లేదు కావున గోరంట్ల నైట్ అవుట్ సర్వీస్ కదిరి నుంచి రాత్రి 8 గంటల సమయమున వదిలేటట్టు గోరంట్ల నుంచి ఉదయం 6 గంటల సమయమున కదిరికి వెళ్లేటట్టు చేసి ఈ సర్వీస్ తిరిగి కొనసాగించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధానంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కదిరిలో రాత్రి 7:30 గంటలకు ట్రైన్ దిగి కదిరి నుంచి గోరంట్ల వైపు పోతే గ్రామీణ ప్రాంత ప్రయాణికులకు ఆ సమయంలో పల్లె వెలుగు బస్సులు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల కాలం వరకు ఉన్న సర్వీసును తొలగించడంపై గ్రామీణ ప్రాంత ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గతంలో ఉన్న సర్వీస్ నైన కొనసాగించాలని ప్రజాప్రతినిధులను అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు. సాయంత్రం ఏడు గంటల పైన కదిరి నుంచి బయలుదేరే ఎక్స్ప్రెస్ బస్సులు ఒడిసి మరియు కొన్ని గౌనిపల్లి మాత్రమే ఆపే నిబంధనలు ఉన్నాయి. ఆ మధ్య ప్రాంతాల్లో అనేకమైన గ్రామాల ప్రజలు పల్లె వెలుగు లేక ఇబ్బంది పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బస్సుల కొరత వల్లే సర్వీస్ నడపలేకపోతున్నాం... ఆర్టీసీ ఆర్ఎం....**

ఆర్టీసీ డిపోలో బస్సుల కొరత వల్లే కొన్ని ప్రాంతాల్లో కొన్ని సర్వీసులు నడపలేక పోతున్నామని సీమ వార్త సాయంత్రం పత్రిక అడిగిన వివరణకు పుట్టపర్తి ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్ తెలిపారు. అయితే కదిరి డిపో మేనేజర్ తో మాట్లాడి చూస్తానని ఆయన అన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వాడితే భారీ జరిమానా

# మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక







**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై మున్సిపల్ అధికారుల ఆకస్మిక దాడులు - 100 కిలోలు సీజ్**

**తాడిపత్రి జులై 21 సీమ వార్త సాయంత్రం :** తాడిపత్రి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మరియు నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ నాగేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్చార్జ్ దినేష్ కుమార్ రెడ్డి మరియు శానిటేషన్ డ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీల బృందం పట్టణ వ్యాప్తంగా ముమరంగా తనిఖీలు చేపట్టింది. సీబీ రోడ్డులోని బండా మసీదు సర్కిల్ నుండి వైయస్ఆర్ సర్కిల్ వరకు ఉన్న దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా సుమారు 100 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్, నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై సంఘటన స్థలంలోనే జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టీ షాపుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పేపర్ కప్పుల్లో టీ అమ్మరాదని, కేవలం గాజు లేదా స్టీల్ గ్లాసులు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. కిరాణా మరియు ఇతర దుకాణాల్లో పేపర్ ప్లేట్ల వినియోగాన్ని కూడా పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ లేదా పేపర్ కప్పులు వాడితే సరుకు సీజ్ తో పాటు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపారులు, ప్రజలు, షాపుల యజమానులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## పదిలో బెస్ట్ ఫలితాలు సాధించిన విద్యార్థులకు....

## బద్వేలు టీడీపీ పార్టీ ఇంచార్జ్ నగదు బహుమతులు



**బద్వేలు జూలై 21 సీమ వార్త సాయంత్రం** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యుత్తమ విద్యా ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించి సత్కరించే కార్యక్రమం అభినందనీయమని బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం తరఫున మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్, మెరిట్ సర్టిఫికేట్ రూ.20,000 నగదు బహుమతి అందజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తన కార్యాలయంలో విద్యార్థులకు నగదు బహుమతి ఆయన అందించారు ఈ సందర్భంగా బద్వేలు టౌన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అక్కి నందిని (466/500 -- స్టేట్ 6వ ర్యాంక్),పి. అభినయ్‌జీ (587/600),బి. జ్యోతిక (588/600)లను బద్వేలు టీడీపీ ఇంచార్జి ఉ ఉమ్మడి కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదనంగా ఒక్కో విద్యార్థికి రూ.5,000 ఆర్థిక బహుమానం అందజేశార ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని, వారి విజయమే సమాజానికి ఆదర్శమవుతుంది” అని ఆకాంక్షించారు.విజయాలు సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉండాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలెను.

## డ్రిప్పు, స్ప్రింక్లర్స్ నమోదు వారోత్సవాలు



**అమరాపురం జూలై 21 సీమవార్త సాయంత్రం.** నియోజకవర్గంలోని అమరాపురం మండలం తో పాటు రొళ్ళ మండలం రత్నగిరి రైతు సేవా కేంద్రం నందు జరిగిన డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ నమోదు వారోత్సవంలో శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర డివిజన్ యం.ఐ.ఇంజనీర్ శ్రీ అష్ఫల్బాష పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం డ్రిప్పు, స్ప్రింగక్లర్స్ ల వల్ల రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యత గురించిరైతులు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి,వీటి వలన రైతులకు కలిగే లాభాలు గురించి వివరించారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వివరములు గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిఫ్లాన్ డ్రిప్ కంపెనీ ఎంప్లాయ్ నవీన్, గ్రామరైతులు పాల్గొనడం జరిగినది.

## పంట పోత ఆధారంగా...పంట బీమా చేసుకోండి.

మండల రైతులను కోరిన వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్.



**గోరంట్ల జులై 21 సీమ వార్త సాయంత్రం.** ఖరీఫ్ సీజన్లో ప్రస్తుతం ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన పంటలపై ఎలినో ప్రభావం ప్రభావం కుండబోతోందని రైతులు తమ సాగు చేసిన పంటలకు” పంటల భీమా” చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి శంకర్ నాయక్ తెలిపారు.పంట కోత ప్రయోగాలు ఆధారంగా రైతులు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈనెల 31 ఆఖరి తేదీనని ఆయన అన్నారు. ఇందులో భాగంగా కందికి రూ,102,మొక్కజొన్న రూ,165, రాగి రూ,100, ఆముదం రూ, 100, వరి రూ,200 చెల్లించాలన్నారు. అలాగే వాతావరణ ఆధారిత బీమా పథకం పంట ప్రీమియం ఈనెల 24 చివరి తేది అని అన్నారు. ఇందులో భాగంగా వేరుశెనగ రూ,640,పత్తి రూ,1900, టమోట రూ,1600, మోసంబి రూ,2750, దానిమ్మ రూ, 3750 చెల్లించాలన్నారు. రైతులు నమెదు చేసుకుని విధానం. సిఎస్సి కేంద్రం ద్వారా పంటల రుణం తీసుకున్న రైతులు తమ బ్యాంకు లలో ఆన్ లైన్ ద్వారా పోర్టల్ చేసుకోవాలని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్, పట్టదారు పాస్ బుక్, పంట వివరాలు,మొబైల్ నంబర్, ఏపీపీఆర్ఎస్ నమోదు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జులై 21 సీమ వార్త సాయంత్రం** యాడికి మండలకేంద్ర లోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఉమ్మడి వెంకట్రామిరెడ్డి భార్య ప్రకాశమ్మ వీరు అన్నదానం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ అగాపే ఆశ్రమ ఫౌండర్ గారు చేసే సేవలను నిరంతరం మేము చూస్తూనే ఉన్నము. మేము కూడా మా వంతు ఏదైనా సహకరించాలని ఆశ కలిగి, ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడం ద్వారా, మా కుటుంబం కి ఎంతో ఆశీర్వాదకరమని భావించి, ఏ సందర్భంలో లేకపోయినా వారి దీవెనలు మాకు ఉంటే చాలని మేము కోరుకుంటున్నాము. గతంలో కూడా వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేసాము. వృద్ధులకు, నిరాశ్రయులకు మంచి భోజనం చేపల పులుసు వడ్డించి వారిని సంతోషపరిచారు.ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ గారు, ఆశ్రమంలోని వారంతా కూడా నిండు మనసుతో రెండు చేతులెత్తి వారి కుటుంబాన్ని దీవించి, వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పాముకాటుకు గురైన ఆలదపల్లి మాజీ సర్పంచ్ పాండు పరామర్శ,



**మడకశిర జూలై 21 సీమ వార్త సాయంత్రం** పాముకాటుకు గురై మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆలదపల్లి మాజీ సర్పంచ్ పాండు ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి , అమరాపురం జడ్పీటీసీ నరసింహ మూర్తి పరామర్శించారు. ఈ సందర్భంగా పాండు గారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## విద్యావేత్త సానపరెడ్డి గోపాల్ రెడ్డి 4వ వర్ధంతి వేడుకలు.

చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన - ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం



**బద్వేల్ జూలై 21 సీమ వార్త. సాయంత్రం.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో పెన్షనర్స్ సంఘము అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, సెక్రటరీ బ్రహ్మయ్య, ట్రెజరర్ గంగన్న మరియు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానపురెడ్డి గోపాల్ రెడ్డి నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు, నాలుగవ వర్ధంతి కార్యక్రమం ముందుగా విద్యావేత్త సానపురెడ్డి గోపాల్ రెడ్డి చిత్రపటానికి పలువురు పూలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం అయన చేసిన సేవలను పలువురు కొనియాడారు, అనంతరం సానపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం పలువురికి గొడుగులను అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మునెయ్య, మరియు పలువురు పెన్సినర్స్ కార్యాలయం సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్‌కి వీడ్కోలు.

సన్మానించిన టిడిపి మండల కన్వీనర్ బాల కృష్ణ చౌదరి బృందం.



**గోరంట్ల జులై 21 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్ వీడ్కోలు సభకు హాజరైన ఎంపీడీఓ కమలా భాయ్ గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపి మండల కన్వీనర్,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,గోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు నాగేనాయక్, గిరిధర్ గౌడ్,,కూరమాల జయరాం,అజ్మతుల్లా, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లలచెరువు చంద్ర, పంచాయతీ కార్యదర్శి గురుస్వామి, చింతా రామచంద్రారెడ్డి,పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఆగిపోయిన విలేజ్ క్లినిక్ భవనాల నిర్మాణానికి కృషి

- పంచాయతీరాజ్ డిఇ ఎం వెంకటేశ్వర్లు



**అమరాపురం జులై 21 సీమ వార్త సాయంకాలం** మండలంలో గత వైకాపా ప్రభుత్వంలో నిధులు మంజూరై అర్ధాంతరంగా ఆగిపోయిన విలేజ్ క్లినిక్ ల నిర్మాణానికి నోచుకోని భవనాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మడకశిర పంచాయతీరాజ్ డిఇ ఎం. వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. అర్ధాంతరంగా అయిపోయిన గౌడనకుంట, కే. శివరం విలేజ్ క్లినిక్ లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం గౌడనకుంట విలేజ్ క్లినిక్ అర్ధాంతరంగా ఆగిపోయిన భవన నిర్మాణానికి 20 లక్షలు నిధులు, కే శివరం విలేజ్ క్లినిక్ పునాదికే పరిమితమైనందున 42 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మిగిలిన గ్రామపంచాయతీలో కూడా విలేజ్ క్లినిక్ భవనాలను పూర్తి చేయడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, విరుపసముద్రం మంజన్న, చెరువు సంఘం అధ్యక్షుడు వీరమల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## పిపిపి విధానం రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ రెండవ రోజు కొనసాగింపు

వేలాది లేఖరుల జీవనోపాధి ప్రమాదంలో - ప్రభుత్వ నిర్ణయం పునఃపరిశీలించాలని డిమాండ్



**తాడిపత్రి జులై 21 సీమ వార్త సాయంత్రం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త పెన్ డౌన్ ఉద్యమం మంగళవారం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. రాష్ట్రంలోని అనేక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో దస్తావేజు లేఖరులు ఐకమత్యంగా ఉద్యమంలో పాల్గొన్నారు. దస్తావేజుల తయారీ, పిఇడి సేవలను స్వచ్ఛందంగా నిలిపివేసి తమ నిరసనను తెలియజేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో అమలు చేయనున్న పీపీపీ విధానం మరియు రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు వల్ల వేలాది మంది దస్తావేజు లేఖరుల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, దస్తావేజు లేఖరుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ ఉద్యమానికి సహకరిస్తున్న దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, న్యాయవాదులు, బ్యాంక్ ప్రతినిధులు, ప్రజలు మరియు కక్షిదారులందరికీ సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. అదే ఐకమత్యం, క్రమశిక్షణతో రాబోయే రోజుల్లో కూడా పెన్ డౌన్ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని ప్రతి దస్తావేజు లేఖరికి సంఘం పిలుపునిచ్చింది.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881